దీనిచందా సం॥రం 1కి రు 3—0—0.

సంపుటము. V | ఫిబ్రవరి. 1915 రాజమండ్రి | సంచిక. 2

# మానవసేవ.

పత్రికాసంపాదకులు

కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు

నాళము కృష్ణారావుగారు.

---

విషయములు.

1. కృతివిమర్శనము
2. గృహస్థాశ్రమము—మల్లాది వెంకటసుబ్బారావుగారు.
3. స్నేహలత—చిల్లరిగె యోగానందకవిగారు.
4. రజస్వలానంతరవివాహము—కవిరాజు.
5. భారతసంకీర్తనము— ,,
6. టిట్‌బిట్సు.
7. చామర్లకోటకైఫీయతు—మెకంజీకలక్షను బా॥
8. గౌరాంగప్రవచనము—కవిరాజు.
9. హరిశ్చంద్రోపాఖ్యానము—వీరశరభకవి.
10. శుకస్మృతి—పామర్తి బుచ్చిరాజుగారు.

Printed at the V. N. PRESS, & Published by Kaviraj S. Krishnamoorty Sastry, RJY.

# ప్రధాన రాజపోషకులు

శ్రీరాజా వాసిరెడ్డి శ్రీచంద్రమౌళీశ్వర ప్రసాద్ బహద్దర్
మన్నె సుల్తాన్, మన్నెవార్, సర్దేశముఖ్ సర్కార్,
ముర్తుజానగర్, చింతలపాటి వంటి జమీందారువారు.
ముక్త్యాల.

## రాజపోషకులు

1. శ్రీరాజా నాయని వేంకటరంగారావు బహద్దరువారు. మునగాల.
2. శ్రీశ్రీ పింగళి వేంకటరామరెడ్డిగారు జమీందారు. వడ్డెపల్లి. నైజాం.

## పోషకులు

1. శ్రీరాజా వెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్ర బహద్దరువారు. వేంకటగిరి.
2. శ్రీరాజా కాళ్లేపల్లి అచ్యుతరామయ్య బహద్దరువారు. యాందవోలు.
3. శ్రీయుత తమ్మన మాణిక్యముగారు. ఏలూరు.
4. శ్రీరాజా కోటగిరి వేంకటకృష్ణారావు బహద్దరువారు. గంపలగూడెం.
5. శ్రీయుత కొప్పర్తి చంద్రారెడ్డిగారు, జమీందారు, నిడదవోలు.

## అభిమానులు

1. శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు. ఏలూరు.
2. శ్రీరాజా శ్రీఉయ్యూరు మైసరు జమీందారుగారు. నూజవీడు.
3. శ్రీరాజా బలుసుబుచ్చిసర్వారాయనుబహద్దరుగారు. కపిలేశ్వరపురము.
4. శ్రీయుత తోట రామచంద్రయ్యగారు. పూనా.
5. శ్రీయుత డి. పానకాలరావుగారు. సామర్లకోట.
6. శ్రీయుత అద్దేపల్లి హరిశ్చంద్రుడుగారు. కాకినాడ.
7. శ్రీయుత వనమాలి జగన్నాథముగారు. రంగూను.
8. శ్రీయుత శ్రీఆంధ్రమహాజనసభ. రంగూను.

# కృతివిమర్శనము.

సంస్కారదర్పణము— ఇది బ్రహ్మపురనివాసులగు గాదె శ్రీజగన్నాథస్వామి గారిచే రచియింపఁబడి మా కార్యస్థాన మలంకరించినది. "సాంఘికవిషయము లన్నియు నొక్కటి విడువఁ బడకుండ నిందుఁ బొందింపఁబడినహేతువున దీనికి సంస్కారదర్పణ మను నామము సార్థకము కావచ్చును" అని యెంచి కవి యీకృతికి సంస్కారదర్పణ మని పేరు పెట్టిన ట్లూహింపనై యున్నది. సంస్కారము లిం దంగీకరించి వ్రాసినప్పుడు దర్పణమనునీపేరు తగును గాని వాని నిరసించి వ్రాయుట తగ దనియు, "సంస్కారఖండన" మన్న నెంతయో బాగుగా నుండుననియు మాయభిప్రాయము. "అద్వైతమతము బోధింపఁ గోరి కృష్ణమిశ్రి ప్రబోధచంద్రోదయము వ్రాసి కృతార్థుఁ డగునట్లు సంస్కారమార్గనిరూపణము చేయుసదుద్దేశముతో నేనును దత్పథానుగతి నై యీగ్రంథము నిర్మించితిని" అని కవి వ్రాసికొనియెం గాని యివియును బేరువలెనే వ్యతిరేకభావమునొందియున్నది. అహా! కృష్ణమిశ్రునిప్రబోధచంద్రోదయ మెక్కడ? ఇదియెక్కడ? దాని కిది సాటి యనియు వారికి వీరు సాటియనియుఁ జెప్పుటకు మేము సాహసింపఁ జాలము. ఇందు నాటకలక్షణము లనుసరింపనట్లును గ్రామ్య ముపయోగించినట్లును గవియే సూచించెఁ గావునఁ దద్విచార మనావశ్యక మని విడిచితిమి. వీరీ నాటకమున నేవియో కొన్ని యయుక్తపాత్రముల నెత్తి కొని సంఘసంస్కారమును దూషించి వ్రాసినారు కాని భూషించి యుండలేదు కథయును సందర్భములేకయే యున్నది. పాత్రవివేకమును బూజ్యమే. వీ రిందు పూర్వాచారమే శ్రేష్ఠ మని తేల్చినారు. ఇట్లు వీరిమత మని ప్రకటించు టుచితమే కాని స్వవిషయ మని వీరువ్రాసినగద్యములో రాజమహేంద్రవరమును బొగడుచు "పూర్వచాళుక్యులకు రాజధానియై, యఖండగౌతమీసరిత్తీరస్థసంగతిఁ బుణ్యక్షేత్రమై, యాంధ్రకవితాకన్యకుఁ జిరకాలమునుండి నాట్యరంగ మై ప్రస్తుతసంస్కారోద్యమలతికకు జన్మభూమియై విరాజిల్లినట్టి రాజమహేంద్రవరంబున నైదాఱువర్షంబులు నివసించు భాగ్యము నాకుఁ దటస్థించినది." అని వ్రాసిరి. ఇది మా రాజమహేంద్రవరమును స్తుతించుటయా? లేక గర్హించుటయా? "అక్కడికి రాజుల

కరుణాప్రసాదంబునఁ గవిత్వవిధానంబును పరిపన్నజనసంసర్గంబునఁ దరియామతసంప్రదాయములును నవనాగరకసహవాసంబున సంస్కారిత్వంబును సమగ్రింబుగా గ్రహించి యుంటెని. ఇట్లు పురోభివృద్ధికి నెంతయుఁ గారణం బైన రాజమహేంద్రవరంబు నాఁటికి నేఁటికి స్వస్థలమైనబరంపురముకంటె నెన్నోరెట్లు శ్రీమాస్పదం బై యున్నది." అని మొదలైనసంగతులు చెప్పుటచేత స్తుతియించుటయే గాని గర్హించుటగా దనుట స్పష్టతరము. ఇందు ప్రస్తుతసంఘసంస్కారోద్యమలతకు జన్మభూమి యని విశేషణ ముపయోగింపఁబడినది. దీనివలన సంఘసంస్కార ముత్తమ మనియే కదా వీరి యభిప్రాయము. ఇది నిందాగర్భ మనినచోఁ దక్కిన విశేషణపదములు నిట్టివయై రాజమహేంద్రవరము నిట్టిదయ్యె, తననేర్చినకవిత్వమును జ్ఞానమును బురోభివృద్ధియు నిట్టిఁ యగుచని చెప్పుటకు సందేహము లేదు గదా. మఱియు నిర్లేకవిత్వముతోఁబాటు నవనాగరకసహవాసంబున సంస్కారత్వంబును సమగ్రముగగ్రహించితి ననునదియును వమ్మయగుచున్నది. ఇం దిప్పటివిధవావివాహములలో నిట్టిలోపము లున్నవని కొంచె మచ్చటచ్చటవర్ణింపఁబడి యున్నది. కాని యది సరియైనస్థితి ననుసరించి యుండ లేదు పలుతావుల సజీవులుగానున్న రా॥వీరేశలింగప్రముఖుల పేర్లు నుదాహరింపఁబడి యున్నవి. ఆయాతావులం బతించినవారి కట్లుదాహరించుట సమంజసమని తోఁపదు. మఱియు నందందు సంస్కర్తలను బ్రహ్మసామాజికులను, న్యాయవాదులను, స్త్రీలను పత్రికాధిపతులను లోనగువారిని నిరసించి వ్రాయఁబడియున్నది. అందుఁ గొన్నిమాత్ర ముదహరింతుము. 81వ పుటలో:—

ఉ. అరయ వేశ్యవోలెను ధనార్జనమే తమ వృత్తిగాఁగ నీ
ధారుణి నెట్టిభోగములు తద్దయు నల్పుచు న్యాయవాదుఁన్
పేరున లోకవంచనము పెచ్చుగఁ జేయువకీళ్లు సంఘసం
స్కారముపట్లఁ జూడ బుజామార్గము పూని మెలంగ నేర్తురే.

48వ పుటములో:—

శా. కట్టుల్ జుట్టును మార్చుకొందును నెటిన్ గల్లారివుమున్ ముండలన్
జెట్టిన్ బట్టుచు నార్యధర్మము లధిక్షేపించుమున్ భ్రష్టులై
తిట్టుం బొందు నపూర్వనాగరులు జాతిన్ నీతి బాటింతురే
కట్టా యిట్టుల కర్మభూమి చెడ నాకాలం బవార్యంబగున్.

78 వ పుటలో:—

చ. సతుల క దేటికీసభలు సానులపాలెను గీతనృత్యముల్
క్షితిఁ బచరింప నేమిటికో.........

89 వ, పుటలో:—

(వేపారిస్త్రీలను గూర్చి)

“ఎగలకను బుట్టినిల్లు వేపారిపిల్ల!”

మదనవిలసితము. నిగనిగలాడెడి మేనుల్ నీటులుగొల్పెడి మోముల్
జిగిబిగి గ్రాలెడి చెక్కుల్ చేరలకెచ్చగు కన్నుల్
ఎగలరిహించెడి తేపల్ ఎన్నెలగుల్కెడి పల్కుల్
సొగసుమితారుల కెందుఙ్ జూడగ నిక్కుపుసొమ్ముల్.

99 వ పుటలో:—

వైను బ్రాందీలను వారక గ్రోలెడివారలే సంఘసంస్కారు లంట.

ఇట్లు దూషణములే గాక కొన్ని భూషణములు నిందు మాపట్టెడిని. అందుఁ బ్రధానము కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారి భూషణము.

ఉ. ఆర్యమతప్రచారమునకై బహుయత్నము లాచరించి త
త్కార్యధురీణుఁ డౌచు విమతస్థుల వ్రాతల నుత్తరించి ధీ
వర్యులు మెచ్చ వ్యాసములు వ్రాసిన బ్రహ్మయ శాస్త్రిమాత్రుడే
యర్యమునంతవాఁడు కుమతాంధతమఃపటలంబు బాపఁగన్.

‘ఈపద్యమునందు “బ్రహ్మయ శాస్త్రిమాత్రుఁడే యర్యమునంతవాఁడు” అని సూర్యునితోఁ బోల్చినారు. ఎవరితోఁ బోల్చినను మా కనిష్టములేదు గాని వీరు “కుమతాంధతమః పటలంబు బాపగఙ్” అని చివరకు జెప్పియుండిరి గాని బ్రహ్మయ్యగా రేకుమతమును ఖండించి నాశనము చేసి చేయఁజాలి యుండినట్లుల వినియుండ లేదు. కాని వారి యార్యమతబోధిని పత్రికలోఁ బ్రతివారమును వీరేశలింగముగారిని మాత్ర మెట్లో తెచ్చి వ్రాసి యున్నారు. ఇదియే వీరు చేసిన కుమతఖండనము. వీ రెట్లు వ్రాసినను వారుగాని వారివారుగాని సరకుచేసినట్లుల దోఁపదు. వారి కార్యము లెప్పటి యట్లుల కొనసాగుచునే యున్నవి. అట్టిచో నిత్యంతిమపాద మాబ్రహ్మయ్యగారి కుపయోగించుట నేతిబీరకాయవంటి దని మమ్మాటికిం జెప్ప సాహసించుచున్నాము.

“సంస్కారదర్పణ” మని పేరుపెట్టి యీగ్రంథము వ్రాయుటలోఁ గవి యాభ యతి లాభ మపేక్షించి గోడమీదపిల్లివలె నుండవచ్చును. నవనాగరకు లీపేరు విని

సంస్కార మిందుఁ జెప్పఁబడి యుండును సని స్తుతింతును. పూర్వాచార పరాయణులేమి వ్రాసెనో చూతమని చదివి స్తుతింతును. ఇట్లే యుభయత్ర లాభ మనునది సరియైనస్థితిలో నిట్టిగ్రంథము వెలువడుట యుచితమే కాని గ్రంథకర్త యీగ్రంథమును దీర్ఘదృష్టితో నాలోచించి వ్రాసిన ట్లూహింపవలను పడదు. ఊహించి వ్రాసినచోఁ దగినకట్టుబాటులకు లోనై యొకపక్ష మవలంబించి యాదరణపాత్ర మగు నని మాత్రము చెప్పుచున్నారము.

---

విచిత్రబిల్హణీయ నాటకము:—ఉమేఁ అలీషాకవిగారిచే రచియింపఁబడి రెండవ కూర్పుపుస్తకము మా కార్యస్థాన మలంకరించినది. బిల్హణచరిత్రమునందు మన వారు చెప్పుచున్నరీతి యీనాటకమందు లేనటుల కవి కల్పించినాఁడు. ఇది ఏడంకముల నాటకము. ఇందు బిల్హణుఁడు తనువలచిన యామినీపూర్ణతిలకను విద్య చెప్పి పిమ్మట నామెను వరించి పెండ్లియాడినకథ సంగ్రహముగ వర్ణింపఁబడినది. ఇందలి పాత్ర చిత్రమును కథాసంవిధానమును చక్కఁగ వర్ణింపఁబడినది. ఈకవి మాతృభాష తెలుఁగు కాకున్నను దానిని నేర్చి యిటుల చక్కఁగా నాటకము వ్రాసినందులకు మనయాంధ్రు లెంతయో యానందించి కవికిఁ బ్రోత్సాహము గలిగింతు రని మానమ్మకము ఇతఁ డిష్ట దేవతాప్రార్థనమందు.

శా. వ్యాసుం డీశుఁడు బౌద్ధమానియు మహవ్యాసంగుఁ డా శంకరుం
డేసుక్రీస్తును ముక్తిప్రకర్త లెవనిన్ నిత్యం బుపాసింతురో
యేసదూప మగోచరంబై యెది యూహింపంగ రా నేరదో
యాసర్వేశు నెఱుంగఁ జేసిన మహమ్మత్తేజ మూహించెదన్.

ఇట్లు వర్ణించినాఁడు కవితాశైలిం దెలుపుట కీనాటకమునుండి యొక్క పద్యము వ్రాయుచున్నారము.

చ. కవివరులన్న బొట్టనిడి కాచినవీరుఁడు భోజుఁ డారుఁడీ
భువి విడనాడి పోయె నలభోజనృపాలుఁడు కల్పవృక్షమై
దివిఁ జనెఁ గృష్ణరాయఁడు గతించెను రాజవరేంద్రుఁ డెగ నీ
కవుల కెవండు దిక్కు గతకాలము రా దలకీర్తి రా దికన్.

దీని వెల రు. 0—8—0 వలయువారు గ్రంథకర్తకు పిఠాపురము వ్రాసికొన వలెను.

ష. అ.

## —గృహస్థాశ్రమము.—

గీ. శ్రీకరం బయి, బుధజన సేవ్య మగుచు
ధరఁ జరాచరాదుల కాస్పదంబు నగుచుఁ
దత్తదభివృద్ధిహేతుభూతంబు నగుచు
సతత మఖిలమ్మునగుప్రపం చమ్మునందు
అనవరత మేది యభివృద్ధి కాకరమ్ము
కర్మముల కెల్ల సన్మూల కారణమ్ము
దీర్ఘసంబంధబాంధవ్య దీపితమ్ము
అర్థిజనగణపోషణా ర్హప్రదమ్ము
ధన్యసజ్జనమోదసం ధాయకమ్ము
భవ్యసంతానసౌఖ్యసం పాదితమ్ము
భాసమానమ్ము సద్యశో బంధురమ్ము
నై తనర్చునో? యది గృహ స్థాశ్రమంబు
పతియె తమ కున్న బాంధవ ప్రతతి యనుచుఁ
బతియె తమ కెన్న మంచిస్నే హితుఁ డటంచుఁ
బతియె హృదయమ్మునేలుభూ పాలుఁ డనుచుఁ
బతియె గురు వంచు, మేలిదై వత మటంచుఁ
బ్రోచి పెంచిన తల్లిదండ్రులను విడిచి
దయఁ దలిర్పఁగఁ గాంచు బాం ధవుల విడిచి
చెలుల విడిచియు నన్నద మ్ములను విడిచి
భర్తలను జేరి యుందురు పడతు లెప్పు
డట్టివారలయెడ సహా జానురక్తి
ననుసరింపఁగవలదె? యీ యావిధాలఁ
దనవివాహసమయనిబం ధనము లనఁగ
నల ధియోడారుపార్కరు పలికె నిటుల
"దైవసంకల్ప మగుటచే దరుణిమిన్న

నొకతెఁ బత్నిగ బడయ నే నుత్సహించి
నాఁడ, నియమమ్ములను శాసనములఁ గూర్చి
రచనఁ గావించికొని తత్తదుచితభంగి
సత్యసత్యానుమతిఁ బ్రోవ నీతి యనుచు
నెంచి వర్తింప విదె నిశ్చ యించినాఁడఁ
దోషరి ప్రబలమ్ము లైన సహా తువులఁ గాక
పత్నియిష్టమ్మునకు మారు వలుక నోప
నస్మదీయమ్ములైన కార్యములపగిది
నాపె కార్యమ్ములను వేడ్క నాచరింతు
లలితప్రేమావలోక నోల్లాసమునను
గాంచి కోపమ్ము నొంది వీక్షించ నెపుడు
మృదుమధురభాషణమ్ముల నెనసి ముసి
దిద్దుకొనియెదఁ గాని గద్దింపఁబోవ
నాజ్ఞ లెన్నని యిడుచు నా యాసపడుచుఁ
జెప్పఁ దరుగఁగ నలయింపఁ జేయఁ దలఁప
దైవభక్తి పాతివ్రత్య ధర్మములును
మానితమ్ముగ నభివృద్ధి కా నొనర్తు
గౌరవస్ఫూర్తి, విఖ్యాతి కలుగుపగిది
దాని భారమ్ము నెల్ల నా దలను దాల్తు
నెరసుల గణింపఁ గూరిమి నించువాఁడ
సంతసముఁ గూర్తు, సతతరక్షణ నొనర్తు
దైవహితములు వరములౌ దన్వి యనుచు
మఱువకే ప్రార్థనలఁ గూడ మదిఁ దలంతు"
నని వచించెను పార్కరా యావిధంబు
లల గృహస్థులకును గృహస్థాశ్రమంబు

స్వీకరింపఁగఁ దలఁచెదు చిన్నవాండ్రి
కనుసరింపఁగ మేలు కా దా? తలంప
కనుక కోపమ్ము మాని, కూర్మిని ఘటించి
అన్యమార్గమ్ము విడిచి, సౌఖ్యమ్ము నించి
సతులధర్మమ్ముఁ బెంచి యున్నతిని మించి
ప్రతిభఁ గాంచుఁడి భారత ప్రముఖులార!

ధవళేశ్వరము.
31—1—1915

ఇట్లు,
మల్లాది వెంకటసుబ్బారావు.

## స్నేహలత.

### తేటగీతిమాలిక.

ముందు లేమొగ్గ వేయుదు పూవు విడువఁ
జిగురు వెలయుదు పత్రముల్ మిగిలి పఱప
దిట్టమగు మూలములు లేవు చెట్టు నిలువ
గాలి నీ రన్న మడుగకే గాంచు వృద్ధి
దోహదంబులు సల్పకే దోఁచు వృద్ధి
కాయ యొక్కటి గాయకే గాంచు ఫలము
స్నేహలతతోడ సమ మేది! క్షితిని జూడ
అల్లిబిల్లిగ నల్లెడ నల్లికొనుచు
జాగరూకత నెల్లప్డు సాగుచుండు
మనసు నొచ్చిన సుఖముగా మార్చుచుండు
శాత్రవోద్రేకసాయక సమితి గాని
కుటిలమతి దృష్టిబాణాగ్ని కోటి గాని
దస్యుమాయా స్త్రవృష్టిపా తంబుగాని

చేరఁగ జాతీయ దింతేని వాద్యముగను
స్నేహలతతోడ సమమేది! భూమియందు
దేహములు వేఱు వేఱైనఁ దేజరిల్లు
నాత్మ లందఱి కొకఁ డంచు నరసి యెఱిఁగి
హృదయపూర్వకసంభాష ణేచ్ఛఁ గలిగి
టక్కరితనంబు దంభాత్మ శక్తిఁ దొలఁగి
చెలఁగి నిజకష్టసుఖములు సెప్పికొనుచుఁ
జేతనై నట్టిసాయముల్ చేసికొనుచు
హెచ్చుతగ్గులు తమలోన నెంచఁబోక
కఠినకాలంబునందును గలఁగఁబోక
లోకసంస్తుతవర్తనలోలు రగుచు
నెవరు చరియింతురో వారె యెంచి చూడఁ
స్నేహలతిపాత్రి గాంచిన విహితచరులు
వారెపో! ధన్యు లిలఁ; మిత్రవరులు వారె:
విపులహృత్ప్రేమలతికకు వేరు విత్తు
ధనము, పలితయుఁ గావున జనులు వానిఁ
జిత్తమునఁ గోరి స్నేహింపఁ జేటు మూను.

గుడ్లవల్లేరు.
ది 14—2—1915.

ఇట్లు, విద్వద్విధేయుఁడు,
చిల్లరిగె యోగానందకవి.

---

## రజస్వలానంతర వివాహవిషయము.

(రాజమహేంద్రవరము లిమాస్నీలఁవారుగారి సర్క్యులర్కు జవాబు)

మనహిందూదేశము దాదకాలమున బ్రాహ్మణులు వైశ్యులు మొదలగుకుటుంబములయందును బాలికలకు యుక్తవయస్సు వచ్చినవెను

కనే వివాహములు (రజస్వలానంతరవివాహములు) చేయుట యాచారమై యున్నట్లు కొన్నిగ్రంథములవలన తెలియవచ్చుచున్నను యిటీవల సుమారు 2000 సంవత్సరములక్రిందట మ్లేచ్ఛపరిపాలనము వచ్చి వారి ప్రభుత్వము కొనసాగుచున్నప్పుడు వాండ్రవలన పెండ్లికాని బ్రాహ్మణాది కన్యకలకు గలుగుచుట్టిబలాత్కారవివాహాదులకు తాళజాలక,—

శ్లో. «అష్టవర్షా భవేత్కన్యా నవవర్షాతురోహిణీ
దశవర్షా భవేద్గారీ త్యతఊర్ధ్వం రజస్వలా.”

అని నియమము చేసికొని నాటనుండియు రజస్వలానంతరవివాహము లుల్లంఘించి తమకన్యకలకు పదిసంవత్సరములవయస్సు వచ్చుటకు పూర్వమే వివాహములు చేసి మ్లేచ్ఛాదిబాధ నుండి తొలంగుచు వచ్చిరి. అదియే యిప్పటికి నీదేశమందు సదాచారమై విరాజిల్లుచున్నది. ఇప్పుడిట్టివివాహములవలన సంఘమునకుఁ గొన్ని యనర్థములు సంభవించుచున్నవనియెంచి యనాదియాచార మవలంబింప శాసనములు గల్పింపవలయు నని ప్రయత్నించుచున్నట్లు వినుచున్నాడను. ఈవివాహములవలన నేవియో గొన్ని యనర్థము లుడిగినను మరికొన్ని యనర్థములు సంభవింపక మానవు. దానికి పాశ్చాత్యదేశములే ప్రబలసాక్ష్య మిచ్చుచున్నవి. మనదేశమందు నీనియమములేనిక్షత్రియులు శూద్రులు మొదలగువారి కన్యకలు 30, 40, 60, సంవత్సరములవయస్సు వచ్చుపర్యంతము వివాహములు లేక భర్తృదర్శనఫల మపేక్షించుచు వేగి వేగి చచ్చుచున్నారు. కొందఱు వ్యభిచరించి తప్పులపా లగుచున్నారు. కొందఱు జేవుల్కసునో దీసికొని పోవుచున్నారు. పైని చెప్పిననియమముం బురస్కరించుకొనిన తల్లిదండ్రులు తమకన్యకలకు శ్రమపడి భర్తలను స్వీకరించి యిచ్చినవార లగుచున్నారు. ఆనియమము లేనప్పుడశ్రద్ధవలన వరాన్వేషణముతోడనే కాలము గడచిపోవును. దానంజేసి పైనిచెప్పినయనర్థములు తటస్థించును. ఇది గాక ప్రస్తుతము మనదేశస్థితినిబట్టి స్త్రీకి 11 సంవత్సరములకే భర్త

కావలసివచ్చుచున్నది. అప్పటికి భర్త లేనియెడల పైని చెప్పినవారిగుల పాలు గావలసి వచ్చుచున్నది. కావున న్యాయమూర్తులైనమనగవర్న మెంటువారు మతవిషయములందు జోక్యము గలిగించుకొనకుండుటయే శ్రేయము అట్లుకాదేని రజస్వలానంతర వివాహశాసనము పుట్టించక పోవుటయే కాక క్షత్రియులు శూద్రులు మొదలగుకన్యకలకు కూడ నతిబాల్యవివాహములు చేయుట తగదు గాని రజస్వలాపూర్వవివాహములే చేసికొనునట్లు శాసించవలయు నని కోరుచున్నాను.

---

## హిందూదేశ కీర్తనము.

శా. ఎందుం దక్కువలేక సేతువు హిమాద్రీంద్రంబు ప్రాక్పశ్చిమా
నందాంభోధులు చుట్టియెల్లలగుచుండం బేర్మి భాసిల్లు నీ
హిందూదేశపవిత్రికిన్ సకలదేశోత్కృష్టసంధాత్రికిన్
వందేమాతరమంచు భక్తి భరితస్వాంతుండనై మ్రొక్కెదన్.

శా. అంబానీయుదరాంతరంబునను దివ్యఖ్యాతికిన్ మూలమై
జంబూవృక్షము పుట్టి తత్ఫలరసస్రావంబునం జేసి స్వ
ర్ణంబై పాఱును నేరేడేఱుఁగ నాఁ బ్రఖ్యోత్తరాభిఖ్యచే
జంబూద్వీపము నాఁగఁ బొల్చెదవు నిన్ జర్చింపసామాన్యమే.

చ. భరతుఁడు నాయకుండగుచుఁ బాలనముం బొనరించు దాననా
భరతుని పేరనొప్పితివి భారతమాతృక నీదుగర్భమం
దరయ నదీనదంబులుమహాధరణీధరముల్ వనంబులున్
బరఁగుచునుండెఁ బెక్కులవి భారత జాతికిఁ బ్రాణదంబులై.

ఉ. భారతవర్షమా! కవులు వర్ణనముం బొనరించు పట్ల ని
న్నారయలేక సర్వమున కాదని చెప్పుచునుంద్రు తప్పు ని

నన్నరము నీతిబాహ్యమగు స్వర్గసుఖంబది యేడ స్వర్గసు
స్వైరము సౌఖ్యదంబగుచు వర్తిలు నీవిది యేడ తల్లిరో!

మ. నెలలారూర్మ్రమును మోసి కన్నతల్లియు శీఘ్రకన్నఁ దామన్నయే
తెలియం గోట్లకొలందిగాఁ బ్రిబలికర్తింగొన్న నీకన్నవు
తులిల మమ్మెల్ల నిజోదరాంతరము నందుంచాల్సి నీవెప్పుడున్
దల గంజేయానికూర్చిఁ బెంచెదవు మాతల్లీ మహాహైందవీ.

ఉ. ఎంతయు నొప్పునీకడను నిహాగయోడలు రైలుబంగ్లమున్
దంతికిపా శ్వివిమానముల వరతముతై ప్రకృతాదిశాస్త్రముల్
వింతగ లేనిదేదియును లేదు, నిజంబుగఁ జెప్పుచుంటి ఖం
డాంతరవాసు లిచ్చిరను నట్టిది యంతయుఁ గల్లతల్లిరో!

ఉ. నీయుదరంబునంగల మణిప్రికరంబుల రత్నగర్భవై
పాయక పాలునేసిలను బండిపంటల సస్యగర్భవై
ఈయెడరతిదేవ రఘునృగ్వనరణ్యము ఖుల్ భజింపఁదే
జోయణవై నతల్లినని స్తోత్రముసేయుదు నిన్ను భారతీ.

సీ. శూరాగ్రగణ్యుఁడై వైరులఁ దెగటార్చి ప్రతిభగన్న శివాజి పార్థివుండు
కటకాములను గెల్చి కవుల సన్నిధిఁ బేర్మి నందిన కృష్ణరాయప్రభుండు
భంగారువర్షంబు రాగారఁ గురిసి పేరెన్నికఁ గొను కాక తీశ్వరుడు
ఢిల్లీసుల్తాను నోడించి పేరందిన, ఘను డల్లమంత్రి యుగంధరుండు

తే. భోజుండును విక్రమార్కుండు రాజరాజు
శాలివాహనుండును గోలె శౌర్యనిధుల
బెక్కురంగ గ్నదానవు పీమాత
వెన్నసామాన్యమే నిన్ను హిందుమాత.

# Tit-Bits

(వాల్తేరు వీధి.)

(1) నెల్లూరివాఁడు;—(తనలో) స్నానమునకెక్కడకుఁ బోవుదును. అదుగో! ఆస్త్రీనడుగుదము.

విశాఖపట్టణపుస్త్రీ:—అమ్మో! అమ్మో! ఇక్కడ మఱచి గుంట యున్నదా?

వి॥ స్త్రీ:—ఛీ! ఛీ! నీజిమ్మలాగ! నీతలబద్దకానూ!

నెల్లూరివాఁడు:—(తెల్లబోవును.)

మఱియొకఁడు(ప్రవేశించి నవ్వుచు) గ్రామ్యభాషామాహాత్మ్యము. అయ్యో! వీరు గుంటయనగా చెరువని యూహించిరి. అది యావనిత "గుంట" యనగా బమచు, అని యర్థముచేసికొనినది.

నెల్లూరి:—ఆఁ! ఆఁ! క్షమించవలెను.

(2) మామ:—ఇప్పుడు మళ్లీకట్నమా?

అల్లుఁడు:—ఇదివఱకిచ్చినది మీపిల్లకు పసుపుకుంకుమకు క్రింద నిచ్చిన మాన్యము! యిప్పుడు నాతోఁపని. గర్భాదానమునకు గట్నము వేయు!

(3) కవి:—మహాప్రభూ! ఈనాటకము చాలామంచిది. ఆరు మాసములు తలచించుకొని వ్రాసితిని ముద్రిణా...

ప్రభు:—ఛీ! ఛీ! అంత బలవంతముగ నెవరు వ్రాయుమనిరి. జవానుడా! ఈడ్చు అవతలకీడ్చు! ఇతఁడు పచ్చిశృంగారము వ్రాయలేడు! కీర్తనలులేవు! నాటకం! నడు! నడు!

(4) బాలు:—నాన్నా! నౌకరుని కొట్టినావేమి?

తండ్రి:—నామాట యెదిరించెను.

బాల:—నిన్న అమ్మనిన్ను కొట్టినదికాదేమి?

తండ్రి:—ఎందులకు?

బాల:—అన్నమున కాలస్యముగాలేచి అమ్మచెప్పినమాట నీవు వినకుండినందులకు.